జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 26 ఆగస్టు 2026 పేజీలు:14




2 లో

## కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రామాచారి





# చెట్లు.... ప్రాణకోటికి రక్షణకు కవచాలు...!

## - ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి, పెంచాలి..!!

## - వనమహోత్సవం లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

2 లో

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం....

## - ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

పేద ప్రజల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోనీ జి ఆర్ ఎం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం , ఉచిత విద్యుత్ , పేదలకు సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నదని తెలిపారు.

మిగతా 2 లో

# చెట్లు.... ప్రాణకోటికి రక్షణకు కవచాలు...!

మొదటిపేజీ తరువాయి




**మిర్యాలగూడ, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి):**

ప్రాణకోటి మనగడకు, పర్యావరణ పరిరక్షణకు చెట్లు రక్షణ కవచాలుగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి, పెంచాలని కోరారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఆటవీశాఖ, మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వన మహోత్సవం ' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. చెట్లు నాటి భవిష్యత్తును కాపాడుదాం అనే నినాదంతో ప్రభుత్వం మొక్కలు నాటడం పెంచడంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కాలుష్యాన్ని కట్టడి చేస్తూ,ప్రతి గ్రామాన్ని హరితమయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పచ్చదనం పెంపొందించడంతోపాటు, పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం అటవీశాఖ, మున్సిపాలిటీ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎస్. రమణారెడ్డి, ఎఫ్ ఆర్ ఓ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్ ఆడోత్ అశోక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కోడి రెక్క ఇంద్ర కుమార్, మోయిజ్, కాంగ్రెస్ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

---

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

మొదటిపేజీ తరువాయి

ప్రజల సౌకర్యం కోసం రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ సరుకులు తీసుకునేందుకు వీలుగా ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు రూపొందించి అందిస్తున్నామని త్వరలోనే రామన్నపేట పట్టణంలో అర్హులకు 200 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పట్టా పేపర్లు అందచేస్తానని హామీ ఇచ్చారు. మూసి ప్రక్షాళన చేసి ఈ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, తహశీల్దార్ లాల్బహదూర్ స్థానిక ఉప సర్పంచ్ మోటె రమేష్, నాయకులు గంగుల వెంకటరాజీరెడ్డి, నంద్యాల బిక్షం రెడ్డి, ఎస్ మల్లారెడ్డి, పున్న జగన్మోహన్, గుత్త నర్సిరెడ్డి, ఎండి జమీర్, వనం చంద్రశేఖర్, జిల్లా వెంకటేష్,మీర్జా అస్లాం బేగ్, ఎండి అక్రమ్, ఎండి రెహాన్, ఎండి నాసర్, గొరిగే శేఖర్,ఎండి అంజాద్, అముద లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు లబ్ధిదారులు పాల్గొన్నారు.




---




# కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రామాచారి

మొదటిపేజీ తరువాయి

**రామన్నపేట ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ ఎలక్షన్స్ లో భాగంగా రామన్నపేట సర్కిల్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏ.రామాచారి ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక సీఐ యం. రవి ఎన్నికల అధికారిగా వ్యవహరించగ రామన్నపేట సర్కిల్ పరిధిలోని ఐదు మండలాల కానిస్టేబుల్స్ ఈ ఎన్నికల్లో పోటీల్లో నిలిచిన ఐదుగురు సభ్యులలో రామచారిని అత్యధిక ఓట్లు వేసి ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన రామాచారినీ పోలీస్ సిబ్బంది మిత్రులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రామాచారి మాట్లాడుతూ కానిస్టేబుళ్ల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.

# అన్నారం గ్రామంలో రూ.20 లక్షలతో సిసి రోడ్డు పనులు





**తుంగతుర్తి, ఆగస్టు 25,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని అన్నారం గ్రామంలో 4వ వార్డులో ఎంపీ, ఎమ్మెల్యే నిధుల నుండి రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి సహచర పాలకవర్గం, వివిధ పార్టీల నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో సిసి రోడ్డు పనులు పూర్తయితే స్థానికులకు రాకపోకల సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని వివిధ వార్డులో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్, గ్రామ ఉపసర్పంచ్ వెలిశాల సరిత, గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల సైదులు, దొంగరి శ్రీను, వివిధ పార్టీల నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

## - తూర్పు గూడెం లో ఉత్సాహంగా వన మహోత్సవ కార్యక్రమం

## - మొక్కలు నాటి ప్రారంభించిన గామ సర్పంచ్ దాసరి రేణుక శ్రీను

**తుంగతుర్తి, ఆగస్టు 25,(ప్రజా జ్యోతి):**

భావితరాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని గ్రామ సర్పంచ్ దాసరి రేణుక శ్రీను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో గ్రామ పాలకవర్గం, స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవం అంటే కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాదని, దానిని ఒక సామాజిక ఉద్యమంగా పండుగగా నిర్వహించుకుందామని అన్నారు. చక్రవర్తి అశోకుడికి ఓ వృద్ధుడు చెప్పిన భావితరాల కోసం మొక్కలు నాటుతున్నాను అనే సందేశాన్ని గుర్తుచేస్తూ, భావితరాలకు పచ్చని భూమిని అందించాలంటే ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కళ్యాణ్, గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పోలేపాక రామచంద్రు, పోజారి శ్రీను, గుండగాని మహేందర్, రమేష్, వెంకన్న, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.





# వనం ఉంటే వర్షం... వర్షం ఉంటే జీవనం

## - గ్రామాల్లో వన మహోత్సవ ప్రారంభంతో పండుగ వాతావరణం

## - మొక్కలు నాటిన సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు





**తుంగతుర్తి, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**

వనం ఉంటే వర్షం... వర్షం ఉంటే జీవనం. మొక్క నాటడం మన బాధ్యత.. మొక్కను కాపాడటం మన కర్తవ్యం" అనే సందేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం మంగళవారం తుంగతుర్తి మండల వ్యాప్తంగా ఉత్సాహంగా ప్రారంభమైంది. మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సర్పంచులు, పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, యువత, మహిళలు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. గ్రామాల్లో ఖాళీ ప్రదేశాలు, రహదారుల వెంట, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ స్థలాల్లో విస్తృతంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అడవులు, పచ్చదనం పెరిగితేనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని, వర్షపాతం పెరగడంతో పాటు భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండేందుకు చెట్లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కను నాటడమే కాకుండా, దానిని సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవం కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించే సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాల్లో విస్తృతంగా పచ్చదనం పెంచేందుకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని కోరారు.

# మోడల్ స్కూల్ లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన

**గుండాల, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని స్థానిక మోడల్ స్కూల్లో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో స్కూల్ హెడ్ గర్ల్, హెడ్ బాయ్ లను ఎన్నుకోవడం కోసం నమూనా ఎన్నికలను నిర్వహించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు తమ ఓటు హక్కును ఎలా ఉపయోగించుకుంటారో విద్యార్థులు ప్రాక్టికల్ అనుభవం ద్వారా తెలుసుకున్నారు. ఎన్నికలలో ఓటుకు నోటు అనేది ఉండకుండా ఎలా స్వచ్ఛందంగా తమ నాయకులనుఎన్నుకోవాలో తమకు ప్రత్యక్ష అనుభవం కలిగిందని పలువురు విద్యార్థులు తెలిపారు. ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు సుమారుగా 450 మంది విద్యార్థులు ప్రత్యక్ష ఎన్నికలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు,పోలింగ్ అధికారులుగా విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాలు

**హుజూర్ నగర్ ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి)**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 202627 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హుజూర్‌నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రామారావు, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఎస్. బాలరాజు తెలిపారు. ఇంటర్, ఐటీఐ పూర్తి చేసిన వారు వయసుతో సంబంధం లేకుండా బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరవచ్చన్నారు. అభ్యర్థులు సెప్టెంబర్ 9లోపు ఎతీఖశీబశీఅశ్రీఱఅవ.ఱఅ, ఎతీఖశీబ.ఖఎ.ఱఅ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, హుజూర్‌నగర్ స్టడీ సెంటర్‌లోనూ ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. డిగ్రీ మధ్యలో మానేసిన వారు, ఉద్యోగులు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు కళాశాల పని దినాల్లో స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని, సందేహాల నివృత్తికి భూక్యా సైదా నాయక్: 9502800262ను సంప్రదించాలని కోరారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు

**మిర్యాలగూడ, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి):**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిందెశ్వర్ ప్రసాద్( బీపీ మండల్ )109 వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బీసీ జేఎసి పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీసీలను పట్టిపీడిస్తున్న పేదరికం, వెనకబాటుతనం నుండి బయటపడేసేందుకు బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిపీ మండల్ చేసిన కృషి మరువలేనిదన్నారు. 1980లో బీసీ కమిషన్ అధ్యక్షుడిగా ఆయన చేసిన సిఫారసుల వలనే ప్రభుత్వ ఉద్యోగాలు విద్యాసంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు వచ్చాయన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి దుర్గయ్య, రేవంత్, మహేష్ సంతోష్ నరేష్ చింటూ,అభిలాష్, సమీర్,సాత్విక్, అక్షయ వైష్ణవి,నికిత, కార్తీక్, లలిత,గౌతమీ,నందిని తదితరులు పాల్గొన్నారు.



# ఐటీఐలో 3వ విడత వాక్-ఇన్ అడ్మిషన్లు

- ప్రిన్సిపాల్ ఎస్. వెంకటేశ్వరరావు

**హుజూర్ నగర్ ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి)**



ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ హుజూర్ నగర్‌లో వివిధ ట్రేడుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు 3వ విడత వాక్-ఇన్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్. వెంకటేశ్వరరావు పత్రిక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఐటీఐ ప్రాంగణంలో జరిగే అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. అభ్యర్థులు www.iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని అభ్యర్థులకు ఐటీఐలోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అడ్మిషన్ కోసం ఎస్ఎస్‌సీ మెమో, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు 3, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు తీసుకురావాలని సూచించారు.అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకు నచ్చిన ట్రేడ్‌లో అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపాల్ కోరారు. వివరాలకు 82475 06920, 84990 84414, 82474 43682, 91602 84139 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.




# రేషన్ డీలర్ల అక్రమ దందాపై చర్యలు చేపట్టాలంటూ...!

## ఆర్డీవో కి సీపీఐ నాయకుల పిర్యాదు

**మిర్యాలగూడ, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి):**



కొందరు రేషన్ డీలర్ల అక్రమ దందాపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలంటూ మంగళవారం సిపిఐ పార్టీ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో ఎస్. రమణారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లుమాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో రేషన్ డీలర్లు కొత్తగా పెళ్లయి వెళ్ళిపోయిన,చనిపోయిన వ్యక్తులను నెలరోజు లు కాక ముందుకే వారి పేర్లనుతొలగిస్తున్నట్టుగా కార్డు హోల్డర్ల కు చెబుతున్నారు కానీ, డీలర్లు ప్రభుత్వం దగ్గర నుండి వారి పేరు మీద రేషన్ తీసుకొని పక్కదారిపట్టిస్తున్నారని ఆరోపించారు. ఒక్కొక్క డీలర్ దగ్గర అక్రమంగా 30 నుండి 50 మంది పేర్ల వరకు వారి లిస్టులో ఉన్నాయని, కానీ సంవత్సరాల తరబడి వారి పేర్లను తొలగించ కుండా రేషన్ బియ్యాన్ని స్వాహా చేస్తున్నారన్నారు.ఇట్టి విషయాలపై ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజాప్రతినిధిగా గ్రామ సర్పంచ్ లు,గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లను ఆశావర్కర్లను వీరితో పాటు, మేధావివర్గాన్ని కమిటీ గా వేసి, వీరందరితో ప్రతి నెల రీసర్వ్ చేసి ఎంత రేషన్ వస్తుంది, ఎంత రేషన్ ప్రజలకు ఇస్తున్నారు, మిగిలింది ఎంత అనే విషయాలు ప్రభుత్వానికి లెక్క చెప్పవలసిన అవసరం వారికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాన్ని ప్రస్తుతం ఎవరు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ప్రస్తుతం మూడు నెలల రేషన్ ప్రభుత్వం ఒకేసారి పంపిణీ చేస్తున్నందున ఒక్కొక్క డీలర్ దగ్గర ఐదునుండి పది క్వింటాల వరకు బియ్యం నిల్వలు అదనంగా ఉండొచ్చని,వాటిని డీలర్లు పక్కదారి పట్టిస్తూ అక్రమ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమ అక్రమ తంతు బయటపడకుండా లబ్ధిదారులకు బియ్యం స్టాక్ రాలేదంటూ మాయమాటలు చెప్పి మభ్యపెడుతున్నారని, కొందరు డీలర్లు లబ్ధిదారులను హీనం చేసి మాట్లాడు తున్నారని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు 60 సంవత్సరాలు దాటిన తర్వాత రిటైర్మెంట్ ఇస్తున్నారు కానీ దశాబ్దాల తరబడి డీలర్లుగా కొనసాగుతున్న వారికి రిటైర్మెంట్ లేకుండా పోవడంతో వారు రేషన్ దందా నడిపిస్తున్నారని వారన్నారు. డిగ్రీలు పుచ్చుకున్న నిరుద్యోగ యువతీ,యువకులు వేల సంఖ్యలో ఉన్నారని, వయసు మళ్ళిన వారిని తొలగించి,రేషన్ డీలర్లుగా చదువుకున్న యువతీ యువకులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ డీలర్ల అక్రమ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అంజనపెల్లి రామలింగం మండల సమితి సభ్యులు సాలె జగన్, గువ్వల మట్టయ్య, మహిళా సమైక్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ,ఎస్కే షమీం తదితరులున్నారు.

# భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి..

## - ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలి...

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండ ఆగస్టు 25, (ప్రజా జ్యోతి ):**







భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నల్గొండ నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, అది పెద్ద వృక్షంగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించాలని సూచించారు.మంగళవారం హైదరాబాద్ రోడ్డులోని పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వన మహోత్సవంలో మేయర్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. నేటి మొక్కలే రేపటి తరాలకు ఆరోగ్యకరమైన జీవనానికి ఆధారం అని అన్నారు. నల్గొండ నగరంలో పచ్చదనం పెంచేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేకంగా కృషి చేస్తోంది. విద్యార్థులు మొక్కలను తమ సొంత మొక్కలుగా భావించి సంరక్షించాలి" అని మేయర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ మహమ్మద్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు బొజ్జ శంకర్, పెరిక స్వాతి, కమిషనర్ బి. వంశీకృష్ణ, అధికారులు, హరితహారం సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తరాల ఉద్యమాలు ప్రభుత్వాలకు సవాల్

**హుజూర్ నగర్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను, అభ్యుదయ ఆలోచనలను నిర్బంధంగా అణిచివేసేందుకు ప్రయత్నించే ప్రభుత్వాలకు జెన్ జీ, జెన్ ఆల్ఫా వంటి కొత్త తరాలు తమ సరికొత్త ఉద్యమాలతో సవాలు విసురుతున్నాయని ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు అందె సత్యం అన్నారు. పట్టణంలోని టౌన్ హాల్ నందు సోమవారం సాయంత్రం స్పందన సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో జిల్లా ఫార్మసీ ఆఫీసర్‌గా ఉద్యోగ విరమణ చేసిన కాకి పరాబ్‌కుమార్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి పలువురు ప్రముఖులు





పాల్గొని మాట్లాడారు. అందె సత్యం మాట్లాడుతూ నిబద్ధతతో కూడిన ఆచరణతో స్పందన సంస్థ పట్టణంలోని అన్ని వర్గాల ఆదరణ పొందిందన్నారు. ప్రజల సమస్యలు, సామాజిక అంశాలపై స్పందిస్తూ నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగన్న మాట్లాడుతూ.. సమాజం మానవీయంగా పురోగమించేందుకు ప్రేమ ప్రేరణగా, ప్రశ్న ఒక సాధనంగా నిలుస్తాయని అన్నారు. వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. డా. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగ బాధ్యతలతో పాటు సామాజిక కార్యక్రమాల్లో పరాబ్‌కుమార్ చురుకైన పాత్ర పోషించారని అభినందించారు. మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. మోడల్ రోడ్, టౌన్‌హాల్ వంటి నిర్మాణాత్మక కార్యక్రమాల్లో స్పందన సంస్థ అందరినీ కలుపుకొని ముందుకు సాగిందన్నారు. భవిష్యత్‌లోనూ తమ సహకారం అందిస్తామని తెలిపారు. జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సభలో వచ్చిన సూచనల మేరకు ప్రభుత్వ వైద్య సేవల మెరుగుదలకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ, ఉద్యోగ, సాంస్కృతిక సంఘాల నాయకులు పరాబ్‌కుమార్ ప్రభుత్వ వైద్యశాలలో ఫార్మసిస్ట్‌గా అందించిన సేవలను, స్పందన సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషిని అభినందించారు. పరాబ్‌కుమార్ మాట్లాడుతూ.. ఆందోళనకరంగా మారుతున్న సామాజిక వాస్తవాలను మంచి దిశగా మళ్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. అన్ని వర్గాల ఆదరణతోనే స్పందన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం కళాకారులు ప్రబోధాత్మక గీతాలతో అలరించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, పల్లె వెంకట్‌రెడ్డి, కొప్పుల సైదిరెడ్డి, మేకల నాగేశ్వర్‌రావు, కంబాల శ్రీనివాస్, హరిబాబు, కాకి అజయ్, ఎం. వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, కె.వి. సత్యనారాయణ, ఆర్. శ్రీనివాస్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

---



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి... చైర్మన్

- హుజూర్ నగర్ లో ఘనంగా వన మహోత్సవం
- మున్సిపాలిటీ పరిధిలో 1.50 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం
- మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు

**హుజూర్ నగర్ ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి)**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు కోరారు. మంగళవారం ముత్యాలమ్మ దేవాలయ ప్రాంగణంలో వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబం, ప్రతి వీధిలో మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో 1.50 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్, ఏఈ వినోద్, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక చేతివృత్తిదారులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

- ఆర్‌అండ్‌బీ డీఈఈ కి బీజేపీ వినతి

**హుజూర్ నగర్ ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి)**

పట్టణంలోని ఆర్‌అండ్‌బీ శాఖ స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లో స్థానికంగా 3040 ఏళ్లుగా కులవృత్తులు, చేతివృత్తులు చేసుకుంటూ జీవిస్తున్న వారికి తొలి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ బీజేపీ హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి మంగళ వారం ఆర్‌అండ్‌బీ డీఈఈ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ.. తరతరాలుగా చిన్నచిన్న వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న స్థానికులకు షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. స్థానికుల సమస్యను అధికారులు సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో బాధితుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, మేళ్లచెరువు లక్ష్మణ్, చుక్క హరీష్, సతి బల్వంత్ సింగ్, బాధితులు మంగమ్మ, నాగమణి, మేరీ, ఈశ్వరమ్మ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,ఆగస్టు25(ప్రజా జ్యోతి)**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోని పర్యావరణాన్ని కాపాడాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం అనుముల ఐటిఐ కళాశాలలో ఏర్పాటుచేసిన వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,మనం నాటే మొక్కలు భావితరాలకు ఆక్సిజన్ అందిస్తాయని చెప్పారు.కేవలం మొక్కలు నాటడంతో సరిపెట్టకుండా ప్రతి విద్యార్థి యువకులు మొక్కలు నాటే బాధ్యతను తీసుకొని అవి పెద్ద వృక్షంగా ఎదిగే వరకు క్రమం తప్పకుండా సంరక్షించాలని సూచించారు.పట్టణంలో పచ్చదనం శాతాన్ని గణనీయంగా పెంచాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు,దేపావత్ ప్రసాద్ నాయక్,కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు, మజాహర్ మొహినుద్దీన్,చిట్టిప్రోలు కరుణాసాగర్,ఎడవల్లి రంజిత్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రషీద్,కొమ్మనబోయిన శేఖర్, కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నిర్మాణ రంగ కార్మికుల పెండింగ్ క్లెయిమ్‌లకు నిధులు విడుదల చేయాలి

## - సంక్షేమ పథకాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి:

## -యల్క సోమయ్య గౌడ్.

**అనంతగిరి (ప్రజా జ్యోతి) ఆగస్టు 25**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

రాష్ట్రంలో నిర్మాణ రంగ కార్మికుల పరిస్థితి దౌర్భాగ్యంగా మారిందని, కార్మికుల సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని యల్క సోమయ్య గౌడ్ విమర్శించారు. ప్రమాద, సహజ మరణ పరిహారాలకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కడ చేయాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ పథకాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లకు వెంటనే నిధులు విడుదల చేయాలని, వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అనంతరం అనంతగిరి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బద్దం వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గుత్తికొండ వీరబాబు, కోశాధికారిగా



గంగరబోయిన లింగయ్య ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షులుగా కాసాని రాంబాబు, బియ్యాల శీను, ములకలపల్లి ప్రభాకర్; సహాయ కార్యదర్శులుగా పల్లె తిరుపతిరావు, వంగాల ఉపేందర్, కలకొండ బిక్షం ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా మాదాసు సంగయ్య, చల్ల కనకయ్య, కందుల ప్రకాష్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా వెంకటాచారి, మాదాసు శ్రీను, కలసాని భిక్షం, ఐతనబోయిన వెంకన్న, దాసరి పాపారావు, మండల మహిళా కన్వీనర్‌గా కందుల కృష్ణవేణి ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మాదాసు సంగయ్య, రవి, వెంకటేశ్వర్లు, సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు హాజరయ్యారు.

# పచ్చదనంతో ఆరోగ్యం.. పరిశుభ్రతతో రక్షణ

## - కీతవారిగూడెంలో వనమహోత్సవం

## - డెంగ్యూ,మలేరియాపై అవగాహన

**గరిడేపల్లి,ఆగస్టు 25(ప్రజా జ్యోతి):**

పచ్చదనం పెంపొందించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరని రావే విద్యార్థులు అవగాహన కల్పించారు. కేవీకే గడ్డిపల్లి ఆధ్వర్యంలో సిహెచ్ఎస్డి సెయింట్ థెరిస్సా కళాశాల ఫర్ ఉమెన్, ఏలూరు విద్యార్థులు నిర్వహిస్తున్న రావే కార్యక్రమంలో భాగంగా కీతవారిగూడెం లో వనమహోత్సవం,డెంగ్యూమలేరి యా నివారణపై అవగాహన కార్యక్రమా లు నిర్వహించారు.గ్రామ రహదారులకు ఇరువైపులా విద్యార్థులు,గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటారు.మొక్కలను సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో డెంగ్యూ,మలేరియా నివారణపై అవగా హన కల్పించారు.పరిస రాల్లో నీరు నిల్వ లేకుండా చూడటం,చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రత పాటించడం ద్వారా



దోమల వృద్ధిని అరికట్టవచ్చని వివరించారు.పాఠశాల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను గ్రామపంచాయతీ సహకారంతో బుల్డోజర్ ద్వారా తొలగించి పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు రమేష్,గ్రామ సర్పంచ్ బొల్లేపల్లి రామనాథం,ఉపాధ్యాయులు,విద్యార్థు లు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్క నాటుదాం.. పచ్చని రాయినిగూడెం నిర్మిద్దాం

## - జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షు డు గుండు రామాంజిగౌడ్



**గరిడేపల్లి,ఆగస్టు 25(ప్రజా జ్యోతి):**

మొక్క నాటుదాం పచ్చని రాయినిగూడెం నిర్మిద్దాం అనే లక్ష్యంతో వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ట్లు జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షు డు,రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామలలో పచ్చదనం పెంపొందించి,భవిష్యత్ తరాల కు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం నిర్వహించడం గర్వకారణం అన్నారు.తాటి, ఈత చెట్లు గ్రామీణ జీవన విధానంతో ముడిపడి ఉన్న విలువైన వృక్షాలని తెలిపారు. ఇవి పర్యావరణ సమతుల్యత ను కాపాడటంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో జీవవైవిధ్యానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి,వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ ఎస్ఐ వెన్నెల, పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,పంచాయతీ కార్యదర్శి సునీత,ఈసీ సుజాత,సీనియర్ మేట్ శ్రీకాంత్,డాక్టర్ జుట్టుకొండ సుష్మ,ఎక్సైజ్ కానిస్టేబుళ్లు బి.గురవయ్య,బి.శ్రీనివాస్, వీరస్వామి,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# శాలిగౌరారంలో నూతన డీసీసీబీ శాఖ ప్రారంభం

**శాలిగౌరారం, ఆగస్టు 25: ప్రజా జ్యోతి**



నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) నూతన శాఖను శాలిగౌరారంలో మంగళవారం తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈవో ఆర్. శంకరరావు మాట్లాడుతూ, శాలిగౌరారం ప్రాంత ప్రజలు, రైతులకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కానున్నాయని తెలిపారు. నూతన శాఖలో డిపాజిట్, సేవింగ్స్ ఖాతాలు, కరెంట్ ఖాతాలు, గోల్డ్‌పై రుణాలు, కర్షక మిత్ర రుణాలు, చీప్ డైరీ రుణాలు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటాయని, రైతులు మరియు ఖాతాదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్యాంక్ మేనేజర్ యానాల రవీందర్ రెడ్డి, అలీముద్దీన్, సుగుణ్, కర్నాటి అశోక్, తౌడబోయిన నరేష్, కొమ్ము అర్చన తదితరులు పాల్గొన్నారు. శాలిగౌరారంలో డీసీసీబీ నూతన శాఖ ప్రారంభం కావడంతో రైతులు, వ్యాపారులు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభతరం కానున్నాయి.



# పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో అంజన పల్లి గ్రామ సర్పంచ్ కందుల - వెంకటేశ్వర్లు గారు

**త్రిపురారం ఆగస్టు 25 ప్రజా జ్యోతి:**

మండల కేంద్రంలో అంజనపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ (ఎ్జ్)కందుల వెంకటేశ్వరు ప్రతిఒక్కరు మొక్కలు నాటి పర్యావర్ణన్ని పరిరక్షించాలని సర్పంచ్ లా ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. అంజనపల్లి సర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు అన్నారు అంజనపల్లి లో బొడ్రాయ్ వద్ద మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి వాతావరణ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ఐదు మొక్కల చొప్పున నాటి వాటిని రక్షించే భాద్యత తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సునీత ఉప సర్పంచ్ బుర్రి యల్లయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ అద్యోక్షలు పల్లపు యల్లయ్య మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మడుపు బంగారి. మడుపు సైదయ్య సీనియర్ మేటి మడుపు సూరి గండికోట సైదులు కోట నాగయ్య గాదె రాంబాబు అయ్యన్న శ్రీను మడుపు మహేష్





# మిత్రుడి కుటుంబానికి ట్రాక్టర్ డ్రైవర్ల ఆపన్నహస్తం

## - తోటి డ్రైవర్ అకాల మృతితో చలించిన మిత్రులు..

## - రూ.40 వేల ఆర్థిక సాయం

**నడిగూడెం, ఆగస్టు 25 ,ప్రజా జ్యోతి:**



తోటి మిత్రుడు, ట్రాక్టర్ డ్రైవర్ నోసిన వీరబాబు అకాల మరణంతో విషాదంలో ఉన్న ఆయన కుటుంబానికి తోటి ట్రాక్టర్ డ్రైవర్లు అండగా నిలిచారు. నడిగూడెం మండలం రామాపురానికి చెందిన వీరబాబు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబానికి తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో మిత్రులైన ట్రాక్టర్ డ్రైవర్లు కలిసి రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ.. వీరబాబు అకాల మరణం తమను తీవ్రంగా కలిచివేసిందని, మిత్రుడి కుటుంబాన్ని ఒంటరిగా వదిలిపెట్టబోమని తెలిపారు. భవిష్యత్తులోనూ కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన ఈ సహాయ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. తోటి మిత్రుడి కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచిన ట్రాక్టర్ డ్రైవర్లను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు నేలమర్రి మల్లయ్య, డ్రైవర్లు సింగిరెడ్డి పుల్లారెడ్డి, శ్రీను, వెంకన్న, ముల్లంగి పుల్లారెడ్డి, రామిరెడ్డి, అప్పిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నాగరాజు, నర్సిరెడ్డి, గురవయ్య, లోహిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వనం పెంచుదాం వాతావరణాన్ని కాపాడుదాం

# జనజీవనాన్ని రక్షిద్దాం

## - ఎం డి హాఫీస్ ఖాన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

**మునుగోడు, ఆగస్టు, 22, (ప్రజా జ్యోతి )**

జీడిమెట్ల రవీందర్ పర్యావరణ వ మునుగోడు అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవాలను మంగళవారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎం డి హాఫీస్ ఖాన్ మునుగోడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, పర్యావరణ వేత్త జీడిమెట్ల రవీందర్ లు ఈ సందర్భంగా మొక్కలు నాటి మానవాళి మనుగడను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పై ఉందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ మాట్లాడారు నాటి మొక్కను సంరక్షణ చేసే బాధ్యతగా చూసుకోవాల్సి ఉందిగా ఆయన సూచన చేశారు. అదేవిధంగా కాలుష్య నివారణకు ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను ట్రీట్మెంట్ ప్లాంట్లకు పంపించాల్సి ఉందని అన్నారు. అదేవిధంగా మునుగోడు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్ రెడ్డి ,సూపరెంటెంట్ విజయ్ భాస్కర్ ,ఎం పి ఓ కేదరీనాథ్, మునుగోడు ఫారెస్ట్ అధికారి ఎస్ సుచరిత, మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,మునుగోడు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుంటూజు వెంకటాచారి, నాగరాజ్, మల్లేష్, శ్యామల, కాశి, కోణం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్థివదేహానికి కాంగ్రెస్ నేతల నివాళి

**నాగారం ఆగస్టు 25 ప్రజా జ్యోతి.**

నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామానికి చెందిన (డీలర్ శైలజ వెంకటరెడ్డి) వెంకటరెడ్డి తండ్రి విశాఖ రామిరెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి, నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట బిక్షం, సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి, భయ్యం వెంకన్న, సైదులు, ఉప సర్పంచ్ భాను ప్రకాష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, లక్ష్మీకాంత్, బత్తుల కరుణాకర్, సత్తయ్య, రవి, గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ మందుల వెంకన్న, వల్లాల రామయ్య, యాట భాస్కర్, జనార్ధన్, కల్లెట్లపల్లి రమేష్, మధు, జనార్ధన్, నాగరాజ్, గ్రామవార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు నివాళులర్పించారు.



# లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**శాలిగౌరారం: ఆగస్టు 25 ప్రజా జ్యోతి.**

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులతో లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# కేశ్యా తండాలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

- పేద కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి అర్హ కుటుంబానికి రేషన్ కార్డు
- ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్న సర్పంచ్ రాజు నాయక్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో కేశ్యా తండా గ్రామపంచాయతీ ఆవరణలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ శ్రీ రామావత్ రాజు నాయక్ పాల్గొని, లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. కొండమల్లేపల్లి, కొల్ముంతలపహాడ్ జీపీఓ నాగలక్ష్మి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరై రేషన్ స్మార్ట్ కార్డులను పొందాలని కోరారు. లబ్ధిదారులు తమ వెంట గుర్తింపు కార్డులు, ఇతర అవసరమైన ఐడీ ప్రూఫ్‌లు తీసుకురావాలని సూచించారు. ఈ సమాచారాన్ని తండాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని ప్రత్యేకంగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించి, సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. రేషన్ స్మార్ట్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లచ్చిరాం, జీపీ వర్కర్ వినోద్, కళ్యాణ్, కీర్య, లక్ష్మణ్, రంగి తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం.. పల్లెల్లో పచ్చదనం...



**నూతనకల్.. ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):**

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం నూతనకల్ మండలంలో ఉత్సాహంగా కొనసాగుతుందని మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున మొక్కలు నాటి ప్రజలకు పచ్చదనం ప్రాధాన్యతను వివరించడం విశేషంగా నిలిచింది. వన మహోత్సవంలో భాగంగా పలు గ్రామాలను సందర్శించి అక్కడ జరుగుతున్న మొక్కలు నాటే కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రహదారుల వెంట, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటేలా ప్రజలను ప్రోత్సహించారు. మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తికాదని, వాటిని కాపాడి పెంచినప్పుడే వన మహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని వారు సూచించారు నాటిన ప్రతి మొక్కకు రక్షణ కల్పించడంతో పాటు క్రమం తప్పకుండా నీరు అందించేలా సంబంధిత అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతుల్యతతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దాని బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలల విద్యార్థులు, యువత, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# వనమహోత్సవంతో వెల్లి విరిసిన డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం

పాలకవీడు, ఆగస్టు 25(ప్రజా జ్యోతి ):



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం, రావిపహాడ్ గ్రామ పంచాయతి పరిధి లో గల " డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం ఆవరణలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాస్ రాజు , సి.జి.యం. ఎస్ .నాగ మల్లేశ్వర రావ్ సంయుక్తంగా వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ " ఎల్ నినో లాంటి భయంకర ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నామని వాటిని అరికట్టి మనిషి మనుగడను కాపాడాలంటే మొక్కలు నాటి అవి పెద్ద చెట్లుగా మారేవరకు మనం శ్రమించాలని తెలుపుతూ ఇట్టి భాధ్యతయాయుతమైన పనుల ద్వారా మాత్రమే ప్రకృతిని, ప్రపంచాన్ని, రేపు భవిష్యత్తులో రాబోయే మన ముందు తరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని అందించాలని, కోట్లాది కుటుంబాల జీవనోపాదికి మూలాధారమయిన పరిశ్రమల అవసరం ఎంత ఉందో, కలుష్యరహిత వాతావరణమను ఏర్పరుచుకోవటం కూడా అంతే ఆవశ్యకత ఉందని స్ఫూర్తిని కలుగచేసి, సంవృద్ధి భారత్ నిర్మాణంలో తన వంతుగా డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం బాధ్యతాయుతంగా వన సంరక్షణను నిర్వహిస్తూ, పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణంను ఏర్పరుస్తున్నదని తెలియచేసారు. ఇట్టి కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, కార్మికులు, డి.సి.యల్. స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని 500 మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నార్కట్ పల్లి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత బ్యాగుల పంపిణీ

నార్కట్ పల్లి, ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి )

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నవిద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఐపిఈ మార్చ్ 2025 టాపర్స్ బ్యానర్ ముందు జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా బ్యాగులు అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది మాట్లాడుతూ, విద్యార్థులు చదువులో మరింత రాణించాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థుల అభ్యసన సామర్థ్యమే లక్ష్యం

గరిడేపల్లి,ఆగస్టు 25(ప్రజా జ్యోతి):



విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెంచడంతో పాటు అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడ మే విద్యాశాఖ లక్ష్యమని ఏఎంఓ (అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్) హరికృష్ణ అన్నారు. గరిడేపల్లి జడ్పీహెచ్ ఎస్‌లో యూపీ లెవెల్ మ్యాథ్స్ కాంప్లెక్స్, కీతవారిగూడెం జడ్పీహెచ్ఎస్ లో యూపీ లెవెల్ తెలుగు కాంప్లెక్స్ సమావేశాలను మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్ (ఎల్ఐపి) అమలుపై కీలక సూచనలు చేశారు. విద్యార్థుల స్థాయిని గుర్తించి, వారికి అర్థమయ్యే రీతిలో బోధన అందించాలని సూచించారు. గణితంలో ప్రాథమిక భావనలు స్పష్టంగా అర్థమయ్యేలా బోధించడంతో పాటు, తెలుగు విషయంలో చదవడం, రాయడం గుర్తించడం వంటి నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యా పురోగతిని ఎప్పటికప్పు డు పరిశీలిస్తూ వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హరికృష్ణ సూచించారు. ఉపాధ్యాయులు సమన్వయం తో పనిచేసి ఎల్ఐపి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తే విద్యార్థుల అభ్యసన స్థాయిలో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని పేర్కొ న్నారు. ఈ సందర్భంలో ఆర్పీలు పి. శ్రీనివాస్ ,కే.వెంకటేశ్వర రావు, బికోజు, నాగేశ్వరరావు, విజయకుమారి, ప్రధానోపా ధ్యాయురాలు సువర్ణ, ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, కొణతం వెంకటరెడ్డి, నరసింహా రావు, భాగ్యలక్ష్మి, ధనలక్ష్మి, సీఆర్పీలు ఆర్. రామకృష్ణ, ఏ. అశోక్ కుమార్, జి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో మొక్కలు నాటిన సర్పంచ్ పాలకూరి రమాదే

మునుగోడు, ఆగస్టు 25,( ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ,అటవీ శాఖ, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యములో నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమం మునుగోడు గ్రామ పంచాయతీలోని ఎంపిడిఓ కార్యా లయం ఆవరణలో నిర్వహించారు.. సర్పంచ్ పాలకూరి రమాదేవి, పాల్గొని ఎంపిడిఓ వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటారు.. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ,మొక్కలు పెంచే బాధ్యత మనందరిపై వుందన్నారు . సూపరింటెండెంట్ విజయభాస్కర్, మండల పంచాయతీ అధికారి కేదార్నాద్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్, అటవీశాఖ అధికారులు , ఉపాధిహామీ సిబ్బంది, పాల్గొన్నారు.



# పచ్చదనమే భావితరాలకు రక్షణ

గరిడేపల్లి,ఆగస్టు 25

(ప్రజా జ్యోతి):



వన మహోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గరిడేపల్లి జడ్పీహెచ్ఎస్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్, గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంఓ) ఈ. హరికృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు వన మహోత్సవ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సంజీవ, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, వార్డు సభ్యులు కర్నే అరుణ, చిక్కుళ్ల మట్టయ్య, కుక్కునూరు సైదులు, సీనియర్ ఉపాధ్యాయులు సాయిల్, సునీల రాణి, జి. సత్యనారాయణ, బి.గోవింద్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, సీఆర్పీలు రాతికింది రామకృష్ణ, ఏ. అశోక్ కుమార్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రజలందరిది

## - ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి:- సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం, ఆగస్టు 25,

ప్రజా జ్యోతి:



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎస్ఐ తేజస్వినితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ప్రజలందరూ బాధ్యతగా మొక్కలను పెంచినప్పుడే పర్యావరణాన్ని కాపాడగలమని తెలిపారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు, ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఎక్సైజ్ కానిస్టేబుల్ భవాని, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, గీత కార్మిక సంఘం నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గుండు శ్రీనివాస్, కాసాని గోపీనాథ్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా నది చెంతనే ఉన్నా.. గుక్కెడు నీటికి గోస...!

- నీటిపారుదల శాఖ మంత్రి ప్రాంతంలోనే నీటి సమస్య.
- పాలకీడు మండలంలోని పలు గ్రామాల్లో తీవ్ర తాగునీటి సమస్య.
- కృష్ణా నది నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్.
- నీటి సమస్య పై తాత్కాలిక చర్యలు కాదు... శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.
- జాన్ పహాడ్ దర్గా గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ రాజు రాథోడ్ డిమాండ్.



**పాలకవీడు, ఆగస్టు 25(ప్రజా జ్యోతి ):**

**సూర్యాపేట జిల్లా, పాలకీడు మండలం:**

కృష్ణా నది కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ పాలకీడు మండలంలోని పలు గ్రామాల ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. జాన్‌పహాడ్ దర్గా, జాన్‌పాడు, చెరువు తండా, గుండ్లపాడు, కోమటికుంట, హనుమయ్యగూడెం తదితర గ్రామపంచాయతీల పరిధిలో కరువు కాలం మరియు వేసవి కాలంలో నీటి సమస్య మరింత తీవ్రరూపం దాల్చుతోంది. అనేక కుటుంబాలు తాగునీటి కోసం, కనీస అవసరాలకు ట్యాంకర్ల ద్వారా లేదా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.
గత 100ల సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నప్పటికీ శాశ్వత పరిష్కారం మాత్రం లభించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోర్లు, చేతిపంపులు, స్థానిక నీటి వనరులపై ఆధారపడుతున్న ప్రజలకు ఎల్ నినో ప్రభావం వలన భూగర్భజలాలు తగ్గిపోవడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది.



**నది పక్కనే ఉన్నా.. నీరు ఎందుకు లేదు..?**

కృష్ణా నది సమీపంలో ఉన్న గ్రామాలకు పైప్‌లైన్ ద్వారా నీటిని తీసుకువచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత తాగునీటి వ్యవస్థ ఏర్పాటు కాలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు నది నీరు అందుబాటులో ఉండగా, మరోవైపు ప్రజలు గుక్కెడు తాగునీటి కోసం ఇబ్బందులు పడటం అధికారుల దృష్టిని ఆకర్షించాల్సిన అంశమని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

**ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలి..?**

గత రెండు దశాబ్దాలుగా ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు మారినా గ్రామాల తాగునీటి సమస్య మాత్రం కొనసాగుతోందని ప్రజలు అంటున్నారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఈ పరిస్థితి ఉండటం బాధాకరమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇది కేవలం వేసవికాలపు, కరువుకాలపు సమస్యగా కాకుండా శాశ్వత తాగునీటి సమస్యగా గుర్తించి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**కృష్ణా నది నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేయాలి.**

జాన్‌పహాడ్ దర్గా, జాన్‌పాడు, చెరువు తండా, గుండ్లపాడు, కోమటికుంట, హనుమయ్యగూడెం తదితర గ్రామాలను కలుపుతూ కృష్ణా నది నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేసి శుద్ధి చేసిన తాగునీటిని ప్రతి గ్రామానికి అందించాలని జాన్ పహాడ్ దర్గా గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ రాజు రాథోడ్ డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా అవసరమైన చోట్ల నీటి నిల్వ ట్యాంకులు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పంపింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికీ నిరంతర తాగునీటి సరఫరా అందించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరుతున్నారు.

**జిల్లా అధికారులు వెంటనే సర్వే చేయాలి..!**

జిల్లా కలెక్టర్, గ్రామీణ నీటి సరఫరా అధికారులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఈ గ్రామాల్లో తక్షణమే క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి నీటి అవసరాలను అంచనా వేయాలని ప్రజలు కోరుతున్నారు. కృష్ణా నది నుంచి నీటిని తీసుకురావడానికి అవసరమైన సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించి, అంచనాలు రూపొందించి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కృష్ణా నది మా కళ్ల ముందే ప్రవహిస్తున్నా.. మా గ్రామాల్లో తాగడానికి చుక్క నీరు లేకపోవడం ఇకనైనా ముగియాలి. తాత్కాలిక నీటి సరఫరా కాకుండా కృష్ణా నది నుంచి శాశ్వత పైప్‌లైన్ ఏర్పాటు చేసి మా గ్రామాల తాగునీటి సమస్యను పరిష్కరించాలి అని గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల తాగునీటి హక్కును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి శాశ్వత తాగునీటి ప్రాజెక్టును మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

---

# డోలు దరువుల నడుమ.. ఎల్లమ్మ కల్యాణం

- ఎల్లంబావిలో వైభవంగా జమదగ్ని మునిరాజు, అమ్మవార్ల ఉత్సవం
- భక్తుల కోలాహలం.. భక్తిపారవశ్యంతో ఒగ్గు నృత్యాలు



**చౌటుప్పల్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) చౌటుప్పల్**

మండలం ఎల్లంబావి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి, జమదగ్ని మునిరాజుల దివ్య కల్యాణ మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ కన్నులపండువగా సాగింది. ఒగ్గు పూజారుల డోలు దరువులు, సంప్రదాయ ఆచారాల నడుమ కల్యాణ ఘట్టాన్ని వైభవంగా జరిపించారు.

**- ఆధ్యాత్మిక శోభ.. అన్నసంతర్పణ**

కల్యాణోత్సవం సందర్భంగా ఎల్లం బావి తో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఒగ్గు కళాకారులు భక్తిపారవశ్యంతో ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు, అమ్మవారి కథాగానం భక్తులను విశేషంగా అలరించాయి. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ గంజి వనజ కృష్ణ, ఉప సర్పంచ్ సామిడి శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఆలయ కమిటీ అధ్యక్షుడు కంది దాన్ రెడ్డి, ఉపాధ్యక్షులు కంది బాల్ రెడ్డి , కంకల కృష్ణయ్య, సలహాదారులు కంది సంతోష్ రెడ్డి, కంకల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గుర్రం భాస్కర్ రెడ్డి, కోశాధికారి కంది మల్లారెడ్డి, ఆర్గనైజర్ బాలం పవన్, సహాయ కార్యదర్శులు కంది జంగారెడ్డి, బండారు ప్రభాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కంది లింగారెడ్డి, కంది మల్లారెడ్డి, గుర్రం లింగారెడ్డి, బాలం శంకరయ్య, కనకల బీరయ్య తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# ' స్వచ్ఛ మిర్యాలగూడ ' యాప్ లోగో ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

- ఆన్ లైన్ ఫేస్ రికగ్నైజేషన్ అటెండెన్స్ విధానం ప్రారంభం
- రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా మిర్యాలగూడ ఎంపిక
- సెప్టెంబర్ 1నుంచి నూతన హాజరు విధానం అమలు




**మిర్యాలగూడ, ఆగస్టు 25,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు రూపొందించిన 'స్వచ్ఛ మిర్యాలగూడ' యాప్ లోగోను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) ఆవిష్కరించారు.రాష్ట్రంలోనే తొలిసారిగా మిర్యాలగూడ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులకు ఆన్‌లైన్ ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు విధానాన్ని సెప్టెంబర్ 1నుంచి పైలట్ ప్రాజెక్ట్‌గా అమలుచేయనున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల గైర్హాజరునుఅరికట్టేందుకు, రోజూ ఉదయాన్నే ఆన్‌లైన్ ద్వారా హాజరు సేకరించనున్నట్లు తెలిపారు.అలాగే, ప్రజలు తమ పరిధిలోని పారిశుధ్య సమస్యలపై నేరుగా ఫిర్యాదు చేసేందుకు యాప్‌ను వినియోగించుకోవాలన్నారు.అందులో ఫిర్యాదు చేయగానే టికెట్ జనరేట్ అయి సమస్య వెంటనే పరిష్కారమవుతుందని వివరించారు.మరో నెలలో ఈ యాప్ పూర్తిస్థాయిలో మనుగడలోకి వస్తుందన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా పైలెట్ ప్రాజెక్టుగా మిర్యాలగూడ ఎంపిక చేయడం పట్ల ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఈ విధానాన్ని విజయవంతం చేసి రాష్ట్రంలో మిర్యాలగూడ ఆదర్శంగా నిలవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల సాకారం

- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,ఆగస్టు25(ప్రజా జ్యోతి)**



ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు చెందిన జూపల్లి ధనమ్మ –రామలింగయ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ చింతల చంద్రారెడ్డి రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇళ్లను అందిస్తున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి నియోజకవర్గంలోని ఇల్లు లేని పేదల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పేదల కష్టాలను గుర్తించి,వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదలకు కేవలం నీడను మాత్రమే కాకుండా సమాజంలో ఆత్మగౌరవంతో జీవించే భరోసాను కల్పిస్తోందని చైర్మన్ పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికీ చేరేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు.



అనంతరం కుటుంబ సభ్యులకు ఆయన నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సలహాదారు నకిరేకంటి సైదులు,మజహార్ మొయినుద్దీన్ 9వ వార్డు కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, అన్వరుద్దీన్,గార్లపాటి మహేష్, పసుపులేటి సంతోష్,పోలె మధు,శివ,అనిల్,లక్ష్మణ్, మున్సిపల్ సిబ్బంది వెంకటయ్య, సతీష్, మాస్రత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో పనులు చేయించడం పై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలంటూ...!

- ఆర్డివో కు ఎస్ ఎఫ్ ఐ నాయకుల వినతి

**మిర్యాలగూడ, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి):**

బీసీ బాలికల, ఎస్సీ బాలుర,మోడల్ కళాశాల బాలికల హాస్టల్ లో విద్యార్థులతో బ్రేక్ ఫాస్ట్ పనులు చేపిస్తున్న ఘటనపై సమగ్ర విచారణ జరపాలని– డిమాండ్ చేస్తూ మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ ఎస్. రమణా రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ మాట్లాడుతూ పేద వర్గాలకు చెందిన ఎస్టీ,ఎస్సీ,బీసీ,మైనార్టీ విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన గురుకులాలు, మోడల్ స్కూల్ లలో చదువుకుంటున్నారు. దేవుడు వరమిచ్చిన పూజారు కనికరించలేదని రీతిలో ప్రభుత్వాలు నాణ్యమైన మెనూతో భోజనం అందించాలని అనేక మార్లు హెచ్చరించినా కిందిస్థాయిలో ప్రిన్సిపాల్, సిబ్బంది నాణ్యమైన భోజనం అందించకపోవడమే కాకుండా విద్యార్థులతో చపాతీలు,పూరీలు చేస్తున్న సంఘటనను తప్పుపట్టారు. సంఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్నా బీసీ గురుకుల జిల్లా అధికారి ఆర్ సి ఓ పాఠశాలను సందర్శించి విషయాన్ని తెలుసుకోకపోవడం అంటే ఆర్ సి ఓ విధులు పట్ల ఏ రకంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందన్నారు. తక్షణమే ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వీరన్న లోహి,ఝాన్సీ, వెంకటేష్ పాల్గొన్నారు.



## చెట్ల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ: ఎమ్మెల్యే మందుల సామేలు

**శాలిగౌరారం: 24 ప్రజా జ్యోతి**

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పెద్ద మొత్తంలో చెట్లను పెంచి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని ప్రజలకు సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు భాగ స్వాములు కావాలని కోరారు.



# పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో కిరణ్ కుమార్ రెడ్డి, నాగరాజు ఘన విజయం

### - పీఎస్ మెంబర్లుగా ఎన్నికైన ప్రతినిధులు

### - శాలువాలతో ఘనంగా సత్కరించిన డీఎస్పీ, సీఐ



**చౌటుప్పల్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్ మెంబర్‌గా కె. నాగరాజు, పోచంపల్లి/సంస్థన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ మెంబర్‌గా కిరణ్ కుమార్ రెడ్డి లు ఘన విజయం సాధించారు. మంగళవారం చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఎన్నికల నిర్వహణ అధికారి, సీఐ జి. మన్మధ కుమార్ పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిసింది. చౌటుప్పల్ పీఎస్ స్థానానికి ఐదుగురు అభ్యర్థులు పోటీ పడగా, మెజారిటీ ఓట్లతో నాగరాజు విజేతగా నిలిచారు.పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం రిటర్నింగ్ అధికారి విజేతలకు అధికారికంగా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ డివిజన్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సీఐ జి. మన్మధ కుమార్ పోలీస్‌స్టేషన్‌లో విజేతలు నాగరాజు, కిరణ్ కుమార్ రెడ్డిలను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు సమన్వయంతో పని చేయాలి

### - ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేయాలి

### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### మున్సిపల్ జనరల్ బాడీ సమావేశంలో విస్తృత చర్చ



**మిర్యాలగూడ, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)కోరారు.మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ సుధా బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే,కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులతో విస్తృతంగాచర్చించారు.పట్టణంలో మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు,రహదారులు, డ్రైనేజీ తదితర ప్రజా అవసరాలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా చర్చించి, అభివృద్ధి పనులనుప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.మిర్యాలగూడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు మరియు సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టి, వాటి అమలులో అధికారులు మరియుప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.పట్టణ అభివృద్ధికిసంబంధించిన ప్రతి అంశంపై ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ, మిర్యాలగూడను మరింత అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జంట హత్యలకు గురైన దంపతుల కుటుంబానికి ప్రభుత్వం అండ..

- జంట హత్యల కేసులో కఠిన శిక్షలు..!!
- బాధిత కుటుంబానికి రూ.4,12,500 పరిహారం అందజేత..!!
- ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు కేసు త్వరగా శిక్ష పడేలా చర్యలు..!!
- డీఎస్పీ ఆధ్వర్యంలో దర్యాప్తు.. స్పెషల్ అడ్వకేట్ సహకారం..!!

**మోతె ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి )**

మోతె మండల పరిధిలో దారుణ హత్యకు గురైన బిక్యా తండ గ్రామానికి చెందిన నాగులు, బుబా కుటుంబానికి జిల్లా యంత్రాంగం అండగా నిలిచింది. మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ నరసింహ బాధితుల ఇంటికి వెళ్లి వారి కుమార్తెలు జ్యోతి, సంధ్యలను పరామర్శించి ఓదార్చారు. అట్రాసిటీ కేసు కింద అందాల్సిన ఆర్థిక సాయంలో మొదటి విడతగా 50 శాతం రూ.4.12,500 బాధితుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..ఘటన అత్యంత బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేసులో ప్రతి ఆధారాన్ని పోలీసులు నిశితంగా సేకరిస్తున్నారని, త్వరగా చార్జ్‌షీట్ సిద్ధం చేసి కోర్టుకు పంపిస్తామని తెలిపారు. నిందితులకు వీలైనంత త్వరగా కఠినంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. హత్య జరిగిన 24 గంటలు గడవకముందే నిందితులను గుర్తించి రిమాండ్‌కు తరలించామన్నారు. లోతైన దర్యాప్తు కోసం డీఎస్పీని దర్యాప్తు అధికారిగా నియమించినట్లు తెలిపారు. నిందితులను పోలీస్ కస్టడీలోకి తీసుకుని అన్ని కోణాల్లో విచారించి పక్కా ఆధారాలు



సేకరిస్తామన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా నిపుణులైన స్పెషల్ అడ్వకేట్ సహకారం తీసుకుంటున్నామని, కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు పంపించి త్వరగా విచారణ పూర్తయ్యేలా కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్నకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో వేణుమాధవ్, తహసీల్దార్ వెంకన్న, సీఐ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, మోతె ఎస్సై లచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి మాతృనాయక్, సర్పంచ్ హలవత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కళను కళ్లారా చూసిన "లయోలా విద్యార్థులు"

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**

చేనేత కళా వైభవానికి ప్రసిద్ధి చెందిన భూదాన్ పోచంపల్లి టూరిజం పార్క్‌ను లయోలా అకాడమీకి చెందిన బీకాం ఆనర్స్, గ్లోబల్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ విద్యార్థులు సందర్శించారు. పారిశ్రామిక అనుభవంలో భాగంగా పోచంపల్లి గ్రామంలోని చేనేత మగ్గాలు, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోజర్‌ను పరిశీలించి చేనేత తయారీ విధానం, స్థానిక పరిశ్రమల నిర్వహణపై అవగాహన పొందారు. విద్యార్థులకు పోచంపల్లి చేనేత పరిశ్రమ ప్రత్యేకతలు, ఉత్పత్తుల తయారీ ప్రక్రియను వివరించారు.ఈ పర్యటనలో ఆర్గనైజర్లు సాయి కార్తికేయ, అరుణారాణి, జి. పూజ, కృష్ణప్రియ, సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులతో పనులు చేయిస్తే సహించేది లేదు...!

- రుజువైతే కఠిన చర్యలు తప్పవు...!!- విద్యార్థుల హక్కులు, సంక్షేమంలో ఎలాంటి రాజీ ఉండబోదు

-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఆగస్టు 25,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలు గురుకులాలలో విద్యార్థుల చేత పనులు చేయించినట్లయితే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ఆర్)హెచ్చరించారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్‌లో విద్యార్థులతో యాజమాన్యం పనులు చేయిస్తున్నారంటూ పలు విద్యార్థి సంఘాల నుంచి ఫిర్యాదులు అందడంతో సోమవారం ఎమ్మెల్యే బిఎల్ఆర్‌మోడల్ స్కూల్‌తో పాటు పలు గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా హాస్టల్, పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే



విద్యార్థులతో పనులు చేయిస్తున్నారన్న ఆరోపణలపై యాజమాన్యాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల విద్యాభ్యాసం, ఆరోగ్యం, భద్రతకు ఎలాంటి ఆటంకం కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు.విద్యార్థులు చదువుకోవడానికి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి పాఠశాలలు, గురుకులాలకు వస్తారని, వారితో ఎలాంటి పనులు చేయించినా సహించేది లేదన్నారు .విద్యార్థులతో పనులు చేయించి నట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.విద్యార్థుల హక్కులు, సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు,పరిశుభ్రమైన



వాతావరణం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు.విద్యార్థుల నుంచి వచ్చేసమస్యలు, ఫిర్యాదులనుఅధికారులు, యాజమాన్యం తక్షణమేపరిష్కరించాలని సూచించారు.విద్యార్థుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం అత్యంత



ప్రాధాన్యత ఇస్తుందని, విద్యాసంస్థ ల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనలఉల్లంఘనను ఉపేక్షించబోమని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తెలిపారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి ధర్మానాయక్, తదితరులు ఉన్నారు.

# తల్లిదండ్రుల తీరు.. పిల్లల భవితకు అద్దం!

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** పిల్లల భవిష్యత్‌కు పునాది పాఠశాలలో కంటే ముందే ఇంట్లోనే కానపడుతుంది. పిల్లల వ్యక్తిత్వం, ప్రవర్తన, ఆలోచనా విధానం, నిర్ణయాలు తీసుకునే తీరు, ఇతరులతో మెలిగే స్వభావం వంటి అంశాలపై తల్లిదండ్రుల ప్రభావం ఎంతో ఉంటుంది. చిన్నతనం నుంచే పిల్లలు తల్లిదండ్రులను గమనిస్తూ వారి మాట తీరు, అలవాట్లు, ప్రవర్తనను తెలియకుండానే అనుసరిస్తుంటారు.




### మాటల కంటే చేతలే ప్రభావం

తల్లిదండ్రులు పిల్లలకు ఎంత మంచి విషయాలు చెప్పినా.. తాము ఆచరించకపోతే వాటి ప్రభావం అంతగా ఉండదు. ఇంట్లో పెద్దలు పరస్పరం గౌరవంగా మాట్లాడుకోవడం, ఇతరులను మర్యాదగా పలకరించడం, తప్పును అంగీకరించడం, సమస్యలను ఓర్పుతో పరిష్కరించుకోవడం వంటి అంశాలను పిల్లలు నిశితంగా గమనిస్తారు. అదే విధంగా తరచూ కోపంగా మాట్లాడటం, ఇతరులను తక్కువ చేసి చూడటం, అబద్ధాలు చెప్పడం, దూషించడం వంటి ప్రతికూల ప్రవర్తనలను కూడా పిల్లలు సులభంగా అలవర్చుకునే అవకాశం ఉంటుంది.

### ఇంటి వాతావరణమే తొలి పాఠశాల

పిల్లలకు ఇంటి వాతావరణం తొలి పాఠశాల లాంటిది. తల్లిదండ్రులు పిల్లలతో ప్రేమగా మాట్లాడటం, వారి అభిప్రాయాలను శ్రద్ధగా వినడం, తప్పులు చేసినప్పుడు దండించకుండా వాటి వల్ల కలిగే పరిణామాలను వివరించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచవచ్చు. పిల్లలు తమ సమస్యలను తల్లిదండ్రులతో స్వేచ్ఛగా చెప్పుకునే వాతావరణం ఉంటే వారు భావోద్వేగపరంగా బలపడతారు.

### పోలికలు వద్దు

"పక్కింటి పిల్లాడు బాగా చదువుతున్నాడు.. నువ్వెందుకు చదవడం లేదు?" అంటూ పిల్లలను ఇతరులతో పోల్చడం వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ప్రతి పిల్లవాడిలో ప్రత్యేకమైన ప్రతిభ, ఆసక్తి, సామర్థ్యం ఉంటాయి. వాటిని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. పిల్లలపై తమ ఆశలను బలవంతంగా రుద్దకుండా.. వారి ఆసక్తులను తెలుసుకుని సరైన మార్గదర్శకత్వం ఇవ్వడం అవసరం.

### క్రమశిక్షణ.. ప్రేమతోనే

పిల్లలను క్రమశిక్షణలో పెట్టడం అంటే ప్రతి విషయానికీ మందలించడం లేదా శిక్షించడం కాదు. ఏది మంచిది, ఏది చెడు అనే విషయాన్ని స్పష్టంగా వివరించడంతో పాటు, తప్పు చేసినప్పుడు దాని పర్యవసానాలను అర్థమయ్యేలా చెప్పాలి. అతిగా గారాబం చేయడం ఎంత తప్పో.. ప్రతి చిన్న విషయానికీ కఠినంగా వ్యవహరించడం కూడా అంతే ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ప్రేమతో కూడిన క్రమశిక్షణ పిల్లల్లో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంచుతుంది.

### మొబైల్ వినియోగంపై తల్లిదండ్రులే ఆదర్శం

ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాల వినియోగం కూడా పిల్లలపై ప్రభావం చూపుతోంది. పిల్లలను మొబైల్‌కు దూరంగా ఉండాలని చెబుతూ తల్లిదండ్రులే నిరంతరం ఫోన్‌లో గడిపితే పిల్లలు ఆ మాటలను పట్టించుకునే అవకాశం తక్కువ. కుటుంబ సభ్యులు కలిసి భోజనం చేయడం, కొంత సమయం పిల్లలతో మాట్లాడటం, ఆటలు ఆడటం, పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడం వంటి అలవాట్లు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయి.

### తప్పును ఒప్పుకునే ధైర్యం నేర్పాలి

పిల్లలు తప్పులు చేయడం సహజం. అయితే తప్పును దాచిపెట్టడం కాకుండా అంగీకరించడం, దానినుంచి నేర్చుకోవడం ముఖ్యమని తల్లిదండ్రులు నేర్పాలి. పిల్లలు చేసిన ప్రతి తప్పుకు తీవ్రంగా స్పందిస్తే వారు నిజాలను దాచే అవకాశం ఉంటుంది. అందుకే తప్పు చేసిన సందర్భంలో ముందుగా కారణాన్ని తెలుసుకుని, మళ్లీ అదే తప్పు జరగకుండా ఎలా జాగ్రత్తపడాలో వివరించాలి.

### మార్కుల కంటే విలువలు ముఖ్యం

పిల్లలు మంచి మార్కులు సాధించడం మాత్రమే వారి విజయానికి కొలమానం కాదు. చదువుతో పాటు నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యత, సమయపాలన, సహనం, మానవత్వం, పెద్దలను గౌరవించడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం వంటి విలువలను కూడా నేర్పాలి. ఇవే పిల్లలను భవిష్యత్‌లో మంచి పౌరులుగా తీర్చిదిద్దుతాయి.

### తల్లిదండ్రుల సమయం.. పిల్లలకు అమూల్యం

పిల్లలకు ఖరీదైన వస్తువులు కొనివ్వడం కంటే తల్లిదండ్రులు వారితో గడిపే నాణ్యమైన సమయం ఎంతో విలువైనది. రోజులో కొంత సమయం పిల్లలతో మాట్లాడటం, వారి పాఠశాల విషయాలు తెలుసుకోవడం, వారి స్నేహితులు, ఆసక్తులు, సమస్యల గురించి అడగడం ద్వారా తల్లిదండ్రులు పిల్లలకు మరింత దగ్గరవుతారు."పిల్లలకు మంచి మాటలు చెప్పడం కంటే.. మనమే మంచి ఆచరణకు ఆదర్శంగా నిలవడం ముఖ్యం" అనే విషయాన్ని ప్రతి తల్లిదండ్రి గుర్తించాల్సిన అవసరం ఉంది. తల్లిదండ్రుల ప్రవర్తన, ఇంటి వాతావరణం, పిల్లలతో వ్యవహరించే తీరు వారి రేపటి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే కీలక అంశాలు. ప్రేమ, నమ్మకం, పరస్పర గౌరవం, బాధ్యతలతో కూడిన కుటుంబ వాతావరణాన్ని కల్పిస్తే.. ఆ ఇంటి నుంచి ఆత్మవిశ్వాసం, విలువలు, మానవత్వం కలిగిన మంచి పౌరులుగా ఎదుగుతారు. అందుకే ఆలోచించండి తల్లిదండ్రులారా..

# స్వచ్ఛమైన ప్రకృతి కోసం మొక్కలు నాటాలి

**నిడమనూరు , ఆగస్టు25(ప్రజా జ్యోతి):** స్వచ్ఛమైన ప్రకృతి కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇటీవల నిర్మించిన రాజన్నగూడెం టు నిడమనూరు బీటీ రోడ్డు వెంట మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఇప్పటికే చాలావరకు అడవులు అంతరించిపోతున్నాయని దాని ద్వారా ఎన్నో వంటే వాతావరణ మార్పులు జరుగుతున్నాయని అన్నారు. వాయు కాలుష్యం పెరగకుండా ప్రకృతి సహజ సిద్ధంగా ఉండేందుకు చెట్ల ధోరణే సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, ఇంచార్జీ ఎంపీడీవో ఇమామ్, సర్పంచ్ శేషరాజు సంధ్య శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ సభ్యులు ముంగి శివమారయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి నర్సింహా చారి ,తదితరులు,పాల్గొన్నారు.



